140) సాళంగనాట/కల్యాణి

ప॥ సిరి దొడపై నిడి శ్రీనరసింహుడు । యిరవుగ వరముల నిచ్చీని వాడే ॥

చ॥ ఘనమగుకోరలు కరాళవదనము । చెనకుచు గొడ సెటిజిహ్వాయును ।
ఎనుపుగటమరులు నిటలలోచనము । నొనరగ గొలువై యున్నాడు వాడే ॥

చ॥ చటులచక్రకరంబును శార్ఙ్గకరంబును । అటు వరదాభయహస్తములు ।
పటుతరయోగపట్టబంధమును । కటితటి జెలగగ గడగీ వాడే ॥

చ॥ పరపగుశేషునిపడగలనీడల । అరుదగురవిచంద్రాంకముల ।
సిరులగద్దెపై శ్రీవేంకటేశుడు । పరిపూర్ణుడై పరగీ వాడే ॥